## ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం


# రెండు డీఏలకు ఓకే

### ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు..టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

- ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం..!
- రెండు డీఏలకు ఒకే చెప్పిన ప్రభుత్వం
- ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్
- ఆరోగ్య పథకం అమలు కోసం ట్రస్ట్ ఏర్పాటు
- ప్రభుత్వ పెద్దలకు కృతజతలు తెలిపిన ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఉద్యోగుల విషయంలో రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయాల పట్ల తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంత్సరాలుగా ఎదురు చూస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం వరాలను ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు, ఇతర ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ఐఏఎస్‌లతో ఏర్పాటు చేసిన త్రి సభ్య కమిటీకి తెలంగాణ ఉద్యోగుల జేఏసీగా ఇచ్చిన ప్రతి అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. జేఏసీ ఏదైతే ఉద్యోగుల కోసం కావాలని కోరిందో అదే అంశాలపై రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడం గొప్ప విజయంగా పేర్కొన్నారు. ఉద్యోగులకు రెండు డీఏలను ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. దీనిలో ఒక డీఏ తక్షణమే, మరో డీఏ 6 నెలలలో ఇవ్వనుందన్నారు. ఇదే కాకుండా ఎన్నికల సమయంలో జరిగిన ఉద్యోగుల బదిలీలను తిరిగి సొంత జిల్లాలకు పోయే అవకాశం కల్పించిందన్నారు. దీంతో సుమారు రెండేళ్లుగా ఎదురు చూసే ఉద్యోగులకు గొప్ప అవకాశం లభించిందన్నారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెల



రూ.700 కోట్లు తగ్గకుండా క్లీయర్ చేసేందుకు అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగుల హెల్త్ స్కీం కోసం ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని జేఏసీనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిందన్నారు. ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వ పెద్దలు రాష్ట్రంలోని ఉద్యోగులకు మెరుగైన ఆరోగ్య పథకాన్ని అమలు చేసేందుకు ట్రస్ట్‌ను ఏర్పాటు చేయబోతుందన్నారు.